# The Word of Truth

# సత్యవాక్యము

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P.O. Box 80, KAKINADA-533 001**

*Editor* — **C. CHOATE**

*Managing Editor* — **JOSHUA GOOTAM**

*Pleading for restoration of pure New Testament Christianity.*

---

చిక 4 నవంబరు **1980** సంపుటి **1**

---

## సంపాదకీయము

### బాప్తిస్మము యొక్క ఉద్దేశ్యము

### (*The Purpose of Baptism*)

నీవు బాప్తిస్మమును ఎందుకు పొందితివి? అంతరంగిక సమాధాన బహిరంగముగా ప్రకటించు సూచనగా అది జరిగించబడెనా? , నీవు ఇంతకు ముందే రక్షింపబడితివని చెప్పుటకు అది జరిగించ ? లేక ఒక సంఘములో చేరుటకు అది జరిగించబడెనా? లేకపోతే నా సంతోషపెట్టుటకు నీవు బాప్తిస్మము పొందావేమో. నీవు గా యున్నప్పుడే బహుశా నీ తలిదండ్రులు నీకు 'బాప్తిస్మము' రేమో. అనేక కారణములకొరకు ప్రజలు బాప్తిస్మము పొందు నీవు గమనించేయుంటావు. అయితే బాప్తిస్మముయొక్క అసలు జనము లేక ఉద్దేశ్యము ఏమిటి? అది అవసరమా కాదా? దానిని

పొందకుండా యెవడైన రక్షింపబడగలడా? దానిని పొందకుండ పరలోకమునకు వెళ్లుట సాధ్యమా?

ప్రభువునకు విధేయులగుట బాప్తిస్మముయొక్క ఉద్దేశ్యము. అయితే ప్రభువునకు లోబడకుండా యెవడైనా రక్షింపబడగలడా! క్రీస్తు ఆజ్ఞాపించిన దానిని చేయుటకు నిరాకరించిన వాడెవడైనా పరలోకమునకు వెళ్లుటకు నిరీక్షణ కలిగి యుండునా?

బాప్తిస్మమునుగూర్చి లేఖనములలో యెక్కువ చెప్పబడెను; మన ప్రభువుకూడ దానినిగూర్చి యెక్కువ బోధించెను. అయినను రక్షణతో దానికి సంబంధము లేదనుట వింతగా లేదా? అది నిజముగా అవసరము లేని యెడల క్రీస్తు దానిని ఎందుకు ఆజ్ఞాపించును?

బాప్తిస్మము పొందుటకు క్రీస్తుకూడ ఇష్టపడెను. నీతి యావత్తును నెరవేర్చుటకు ఆయన యోహానుచే బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చెను అని లేఖనము చెప్పుచున్నది (మత్తయి 3:13-17). ఈ సందర్భములో గమనించదగిన కొన్ని విషయములున్నవి:

1. దేవునికి విధేయత చూపుటకు క్రీస్తు బాప్తిస్మము పొందెను.
2. ఆయన నీటిలో ముంచబడెను; బాప్తిస్మము అను మాటకు నీటిలో ముంచబడుట యని అర్థము.
3. అందరికీ ఒక మాదిరిని నెలకొల్పుటకు ఆయన బాప్తిస్మము పొందెను.
4. క్రీస్తు బాప్తిస్మము పొందినందున తండ్రియైన దేవుడు సంతోషించెను.

ఆయనలో పాపమేమియు లేకపోయినను క్రీస్తు బాప్తిస్మము పొందుటకు యిష్టపడినయెడల, మనము పాపులమై యుండి రక్షణ అవ

సరమైన స్థితిలో యుండగా మనము బాప్తిస్మము పొందుటకు ఇంకెంత యిష్టపడవలెను? బాప్తిస్మము పొందినందున క్రీస్తు తండ్రిని సంతోషపరచిన యెడల, మనము బాప్తిస్మము పొందుటకు నిరాకరించిన యెడల తండ్రిని సంతోషపెట్టగలమా?

“నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును” అని క్రీస్తు ఆజ్ఞాపించెను (మార్కు 16:16). దీనిని ఎవరైనా అర్థము చేసికొనగలరా? దీనిని ఎవరైనా అపార్థము చేసికొనగలరా? ప్రభువు చిత్తమును. తెలిసికొని దానికి లోబడ గోరువానికి అది అతి విపులముగానే యున్నది. రక్షింపబడ గోరు వానికి ప్రభువు చెప్పిన సంగతులు అర్థము చేసికొనుట ఏమంత కష్టముకాదు సరిగదా దేవుని ఆజ్ఞలకు లోబడుట అతనికి సమస్య కానేకాదు.

పెంతెకోస్తు దినమున సువార్తను వినిన ప్రజలు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెననియు అప్పుడు పరిశుద్ధాత్మ అను వరము వారి కనుగ్రహింపబడుననియు పేతురు వారికి చెప్పెను (అపొ. కా. 2:38). ఆనాడు సంతోషముతో వాక్యము నంగీకరించినవారు బాప్తిస్మము పొందిరనియు, వారు సంఘములో చేర్చబడిరనియు లేఖనములలో యున్నది (అపొ.కా. 2:41). తన పాపములు కడిగివేయబడు నిమిత్తము సౌలు లేచి బాప్తిస్మము పొందవలెనని అతనికి చెప్పబడెను (అపొ.కా.22:16). బాప్తిస్మము పొందుట ద్వారా ఈ ప్రజలు ప్రభువునకు లోబడని యెడల వారి పాపములు క్షమించబడి యుండునా?

దేవుని రాజ్యములో ప్రవేశించుటకు ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించవలెనని క్రీస్తు చెప్పెను (యోహాను3:3-5). దేవుని వాక్యము వ్రాయబడుటలో దేవుని ఆత్మ నడిపించెను. గనుక ఒకడు ఆ హెచ్చరికల ననుసరించునపుడు, ఒకడు నీటిలో ముంచడము

పొందినపుడు అనగా బాప్తిస్మము పొందినపుడు అతడు నీటిమూలము గాను, ఆత్మమూలముగాను జన్మించిన వాడగును. మార్కు 16:16లో క్రీస్తు, అపొ.కా. 2:38లో పేతురు బోధించిన సంగతి యిదే. ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించుటకు నిరాకరించిన యెడల అతడు తిరిగి జన్మించగలడా లేక దేవుని రాజ్యములో ప్రవేశించుటకు నిరీక్షించగలడా? ఎవడైనను వేరొక రీతిగ జన్మించుటకు అవకాశమున్నదా? ఒకడు తిరిగి జన్మించుటకు ఒకటియు, రక్షింపబడుటకు వేరొకటియు చేయునా? రక్షణలోను, తిరిగి జన్మించుటలోను బాప్తిస్మము యొక్క పాత్ర ఏమియు లేదని అభిప్రాయపడవచ్చునా?

ఒకడు బాప్తిస్మము ద్వారా ప్రభువునకు లోబడిన యెడల వాడు క్రీస్తులో ప్రవేశించునని పౌలు రోమీయులకు తెలియజేసెను. దేవుని ఈ ఆజ్ఞకు విధేయుడగుటలో ఒకడు ప్రభువుయొక్క మరణ, సమాధి, పునరుత్థానములను చిత్రీకరించునని అతడు తెలియజేసెను. అంటే ఒకడు తన పాపముల విషయమై మృతిజెందును, బాప్తిస్మపు నీటిలో పాతిపెట్టబడును మరియు నూతన జీవితము జీవించుటకు ఆ నీటి సమాధి నుండి లేపబడును (రోమా 6:3, 4). బాప్తిస్మము పొందకుండా ఒకడు క్రీస్తులోనికి ప్రవేశించగలడా? ప్రవేశించలేడు. గనుక దానిలో ప్రాముఖ్యత యున్నది. అది అత్యవసరమై యున్నది. అది జరిగించబడవలెను.

మరల, గలతీ 3:26, 27లో మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందితిమనియు, క్రీస్తులో నూతన సృష్టియనియు పౌలు చెప్పెను (2 కొరింథీ 5:17). మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందితిమి. అయితే మనము బాప్తిస్మము పొందని యెడల క్రీస్తులో లేము. మనము క్రీస్తులో దేవుని పిల్లలము. అయితే బాప్తిస్మము ద్వారానే మనము క్రీస్తులో ప్రవేశించగలము. ఒకడు బాప్తిస్మము పొందని యెడల అతడు క్రీస్తులో లేడు; అతడు క్రీస్తులో లేనియెడల దేవుని బిడ్డకాడు.

I కొరింథీ 12:13లో మనము క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మము పొందితిమని పౌలు చెప్పెను. మరల ఎఫెసీ 1:22, 23లోను, కొలస్స 1:18లోను శరీరము సంఘమనియు లేక సంఘమే శరీరమనియు మనకు చెప్పబడినది. అంటే బాప్తిస్మము ఒకనిని సంఘములో ప్రవేశపెట్టు నని దీని యర్ధము. అంటే ఒకడు బాప్తిస్మము పొందని యెడల అతడు సంఘములో లేడని కూడ దీని యర్ధము. అయితే ఒకడు సంఘములో లేని యెడల అతడు రక్షింపబడి లేడు. ఏలయనగా సంఘమయిన శరీరమునకు క్రీస్తే రక్షకుడని పౌలు చెప్పెను (ఎఫెసీ 5:23).

బాప్తిస్మము మనలను రక్షించునని పేతురు ప్రకటించెను ( I పేతురు 3:21). అయితే అదెప్పుడు రక్షించును? లేఖనములను చదువు చుండగా బాప్తిస్మము ఒక్కటి మాత్రమే మనలను రక్షించునని పేతురు చెప్పలేదని మనము గ్రహించగలము. సరిగదా ఒకడు క్షమాపణ పొందుటకున్న ఆయామరతులకు లోబడి బాప్తిస్మము పొందిన యెడల బాప్తిస్మము రక్షించునని మనము గ్రహించగలము. సత్యమును వినుట, దేవునియందును క్రీస్తునందును విశ్వాసముంచుట, ఒకని పాపములను గూర్చి మారుమనస్సు పొందుట, క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనుట యనునవి వీటిలో యున్నవి (రోమా 10:17; హెబ్రీ 11:6; యోహాను 14:1; లూకా 13:3; మత్తయి 10:32). ఒకడు ఈ యాజ్ఞలకు, బాప్తిస్మముయొక్క ఆజ్ఞకు లోబడినప్పుడు బాప్తిస్మము రక్షించునుగాని అంతకు ముందుకాదు. ఒకడు ముందున్న అజ్ఞల కన్నిటికి లోబడి బాప్తిస్మము పొందుటకు నిరాకరించిన యెడల అతడు రక్షింపబడ గలడా? అట్లయితే బాప్తిస్మము మనలను రక్షించుచున్నదని పేతురు యెట్లు చెప్పగలిగెను? ఒకడు ప్రభువు ఆజ్ఞాపించిన దానిని చేయకుండా నిర్మలమైన మనస్సాక్షిని యెట్లు కలిగియుండగలడు?

ఇక్కడున్న ప్రశ్న యిది: ఒకడు దేవుని ఆజ్ఞ దేనికయినను విధేయత చూపకయుండి రక్షింపబడగలడా? తప్పక రక్షింపబడలేడు ఒకడు రక్షింపబడవలెనంటే యేమి చేయవలెనని ప్రభువు చెప్పెనో దానిని చేయుట ద్వారానే తప్ప మరొక విధముగా యెవడును రక్షింపబడే అవకాశము లేదు. దీనిలో బాప్తిస్మము యిమిడి యున్నది గనుక మిగిలిన వాటితో సహా ఒకడు తప్పక బాప్తిస్మము పొందవలెను. అతడు లోబడిన యెడల రక్షింపబడగలడు. అతడు లోబడుటకు నిరాకరించిన యెడల నశించును, శిక్షననుభవించును. యిది ఈ క్రియను ఆ క్రియను ప్రశ్నించుటకాదు. దానిని ప్రభువు ఎందుకు ఆజ్ఞాపించెనో యను ప్రశ్న కాదు; లేక ఒక డజను సంగతులుకాదు. గాని ప్రభువు ఆజ్ఞాపించిన దానిని చేయుటయే దానిలోని ప్రశ్న. అప్పుడు మాత్రమే ఒకడు రక్షింపబడగలడు.

బైబిలు బోధ ప్రకారము నీవు బాప్తిస్మము పొందియుంటివా? సరియైన కారణము కొరకు నీవు బాప్తిస్మపు టాజ్ఞకు లోబడితివా? లేని యెడల నీవు ఏమి అనుకొనుచున్నను, ఇతరులు నీకు ఏమి బోధించినను నీవు రక్షింపబడె లేదు. ప్రభువు ఆజ్ఞాపించిన రీతిగ నీవు ఈనాడే బాప్తిస్మము పొందవలెనని నిన్ను ప్రోత్సాహించ గోరుచున్నాను. నీవట్లు చేసిన యెడల ప్రభువు నిన్ను రక్షించి తన సంఘముతో చేర్చును గాని అంతకు ముందు కాదు.

---

## బాప్తిస్మము పొందుట అవుసరమా?

**(*Is Baptism Necessary?*)**

ఒకడు రక్షణ పొందవలెనంటే బాప్తిస్మము అవుసరమని బైబిలు బోధించుచున్నది. అయితే ఇంకను క్రీస్తునందు విశ్వాసము కలిగియున్న అనేకులు బాప్తిస్మముయొక్క ప్రాముఖ్యతను పూర్తిగ గ్రహించ లేక

పోవుచున్నారు. అందువలన రక్షణ పొందవలెనంటే క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట అవుసరమో కాదో ఈ రోజు పరిశీలించుదము.

బాప్తిస్మము దేవుని ఆజ్ఞయై యున్నది. యేసుక్రీస్తు పునరుత్థానుడై లేచిన తరువాత, తన శిష్యుల నిట్లు ఆజ్ఞాపించెను: "పరలోకమందును, భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:19, 20). మరల "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును" అని మార్కు 16 : 16 లో యేసు చెప్పెను. ఈ వాక్యములను బట్టి క్రీస్తునందు విశ్వాసియైనవాడు రక్షింపబడుటకు బాప్తిస్మము పొందవలెనని క్రీస్తు ఆజ్ఞాపించినట్లు మనము చూడగలము. అపొ. పేతురు కొర్నేలీ యింటివారికి క్రీస్తును గూర్చిన సువార్తను బోధించి, యేసుక్రీస్తు నామమున వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను అని అపొ.కా. 10:48లో వ్రాయబడి యున్నది. యేసుక్రీస్తు ఆజ్ఞాపించిన బాప్తిస్మమునకు ప్రజలు లోబడవలెనని అపొస్తలులు బోధించిరి. రక్షణ పొందుటకు యేసునందు విశ్వాసముంచుట ఎంత అవుసరమో బాప్తిస్మము పొందుట కూడ అంతే అవుసరము. బాప్తిస్మము అనవుసరము అని నీవనుకొనుచున్న యెడల, క్రీస్తు దానిని ఎందుకు ఆజ్ఞాపించెను? అందుకే "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని యోహాను 14:15 లో యేసు చెప్పెను. నీవు క్రీస్తును ప్రేమించుచున్నావా? అయితే బాప్తిస్మమును ఆయన ఆజ్ఞకు లోబడుము.

దేవుని రాజ్యములో ప్రవేశించుటకు బాప్తిస్మము అవుసరమని

యేసు బోధించెను. యూదుల అధికారియైన నీకొదేము పరిసయ్యుడొకనితో యేసు ఇట్లనెను: "ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3:5). లేఖనముల ననుసరించి మనము నీటిద్వారా, అనగా బాప్తిస్మముద్వారా జన్మించితేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశింపలేమని యేసు చెప్పుచున్నాడు.

పాపము నుండి విమోచింప బడుటకు బాప్తిస్మము అవుసరమని అపొ. పౌలు బోధించెను: "మీరు పాపమునకు దాసులై యుండిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింప బడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై పాపము నుండి విమోచింప బడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము" అని రోమా 6:17, 18 లో అతడు బోధించెను. మనము దేనికి హృదయ పూర్వకముగా లోబడవలెను? మనము సువార్తకు లోబడవలెనని 2 థెస్స 1:8 లో అతడు వ్రాసెను. యేసుక్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానము లను వాస్తవములే సువార్తయై యున్నది (I కొరింథి 15:3). అయితే క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములకు మనము ఎట్లు లోబడగలము? ఇప్పుడు రోమా 6:3-5లను జాగ్రత్తగా పరిశీలించుడి: "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగల వారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము". బా

స్నము పొందుటలో, అనగా నీటిలో ముంచబడుటలో క్రీస్తు యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముల క్రమమునకు మనము లోబడుట జరుగును. అప్పుడే మనము పాపము నుండి విమోచింపబడ గలము. అందుకే నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును అని క్రీస్తు చెప్పెను.

బాప్తిస్మము ఇప్పుడు మనలను రక్షించును అని అపొ. పేతురు బోధించెను: "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మల మైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21). "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము" అని అపొ. కా. 22:16 లో వ్రాయబడి యున్నది. ఈ వాక్యములనుబట్టి మనము రక్షింపబడుటకు, పాపవిమోచన నొందుటకు, పాపములను కడిగివేసికొనుటకు బాప్తిస్మము అవసరమని మనకు బోధపడుచున్నది. అయితే బాప్తిస్మము ఒక్కటే రక్షించునని దీని యర్థము కాదు. విశ్వాసము ఒక్కటే యెట్లు రక్షించదో అల్లే బాప్తిస్మ మొక్కటే రక్షించదు. అందుకే మారుమనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మము పొందవలెనని లేఖనములు బోధించుచున్నవి.

పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుట అవసరమని అపొ. పేతురు పెంతెకోస్తునాడు బోధించెను. అయ్యలారా, రక్షణ పొందుటకు మేమేమి చేయవలెనని ఆనాటి జనసమూహము అపొస్త లుల నడుగగా – "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమి త్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని పేతురు వారికి జవాబిచ్చెను (అపొ. కా. 2:38). యేసునందు విశ్వసించిన

మీరు ప్రశ్నించగా వారు మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందవలె నని అతడు వారికి చెప్పెను.

క్రీస్తును ధరించుకొను నిమిత్తము బాప్తిస్మము అవుసరము. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" అని గలతీ 3:27 చెప్పుచున్నది. క్రీస్తులో యున్న వాడే క్రైస్తవుడు. బాప్తిస్మము పొందుటద్వారా ఒకడు క్రీస్తులోనికి ప్రవేశించగలడు. గనుక బాప్తిస్మము పొందినవాడే క్రైస్తవుడు అని మనము గ్రహించగలము.

అంతేకాదు, క్రీస్తు సంఘములో మనము చేరవలెనన్న బాప్తిస్మము పొందుట అవుసరము. "మన మందరము ఒక్క శరీరములోనికి (అనగా ఒక్క సంఘములోనికి) ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొంది తిమి" యని 1 కొరింథి 12:13 లో వ్రాయబడి యున్నది. మనము యేసునందు విశ్వాసముంచి, పాపములవిషయమై మారుమనస్సు పొంది, క్రీస్తునందున్న విశ్వాసమును ఒప్పుకొనుచు, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిన తక్షణమే ప్రభువు మనలను తన సంఘములో చేర్చుకొనును. నీవు మారుమనస్సు పొందిన విశ్వాసివయిన యెడల బాప్తిస్మము పొందుటకు నీవు జాప్యము ఎందుకు చేయవలెను? నీకు దగ్గరగా యున్న క్రీస్తు సంఘమును దర్శించిన యెడల వెంటనే సంతోషముతో నీకు వారు బాప్తిస్మ మిచ్చెదరు.

—జాషువా గూటం

---

## బైబిలును గూర్చిన కొన్ని ప్రాముఖ్య సంగతులు

**(*Interesting Facts about the Bible*)**

క్రీస్తు పూర్వము 1503 నుండి క్రీ.శ. 100 వ సంవత్సరము వరకు గల 1600 సంవత్సరముల కాలములో ఇంచు మించు నలువ

మంది లేఖకులు బైబిలును లిఖించిరి. వారు పరిశుద్ధాత్మునిచే నడిపింపబడినవారై దానిని వ్రాసిరి. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక దైవనేర్పువలన కలిగిన మాటలతో వారు దానిని వ్రాసిరి (2 పేతురు 1:21; I కొరింథి 2:13).

బైబిలునందు 66 పుస్తకములు, 1189 అధ్యాయములు, 31,102 వచనములు కలవు. పాతనిబంధనలో 39 పుస్తకములు, క్రొత్త నిబంధనలో 27 పుస్తకములు కలవు. బైబిలునందలి మాటలలో సగటున అయిదు అక్షరములు గలవు. విస్తారముగ మాటలాడు అలవాటు గలవానికిది ఒక గొప్ప పాఠము!

యెహోవా అను పదము 6,855 సార్లు కనబడును, ప్రభువు అను పదము 1,853 సార్లు కనబడును. ఇంగ్లీషు బైబిలులో రెవరెండ్ అను పదము ఒకే ఒక్కసారి అగుపడును. అది దేవునికి మాత్రమే వర్తించును (కీర్తన 111:9).

ఎస్తేరు గ్రంథములో పది అధ్యాయములు కలవు, గాని ప్రభువు అను పదము గాని, దేవుడు అను పదము గాని దానిలో కనబడదు.

బైబిలులో సరిగా మధ్యనున్న అధ్యాయము 117 వ దావీదు కీర్తన. అది అతి చిన్న అధ్యాయముకూడ. అందులో రెండు వచనములు మాత్రమే యున్నవి.

బైబిలులోని మధ్య వచనము దా. కీర్తన 118:8; క్రొత్త నిబంధనలోని మధ్య పుస్తకము 2వ థెస్సలోనీకయులకు వ్రాయబడిన పత్రిక. పాతనిబంధనలో మధ్య అధ్యాయము యోబు 29, పాతనిబంధనలో మధ్య వచనము 2వ దిన వృత్తాంతములు 20:13.

పాతనిబంధనలో అతి చిన్న వచనము I దినవృత్తాంతములు 1:25. అతి పెద్ద వచనము ఎస్తేరు 8:9. క్రొత్త నిబంధనలో మధ్య అధ్యాయము రోమా 13, 14 ల మధ్య యున్నది. అపొ.కా. 17:17 క్రొత్త నిబంధనలో మధ్యవచనమై యున్నది. క్రొత్త నిబంధనలో అతి

చిన్న వచనము యోహాను 11:35. ఇంగ్లీషు బైబిలు అంతటిలోను బహు పెద్ద వచనము ఎస్తేరు 8:9. బైబిలు అంతటిలో పెద్ద పదము యెషయా 8:1 లో కలదు.

2వ రాజులు 19వ అధ్యాయము, యెషయా 37వ అధ్యాయము ఇంచుమించు ఒకే రీతిగ యున్నవి.

అచ్చువేయబడిన పుస్తకములలో ప్రథమస్థానము బైబిలు కలిగి యున్నది. అది 1450 సం॥లో మొదట పునర్ముద్రించబడెను. భారత దేశములో హిందీలో మొదటిగా 1806 లో కొన్ని లేఖనములు ముద్రించబడెను. హిందీ క్రొత్త నిబంధన 1811 లోను, బైబిలు అంతయు 1835 లోను ముద్రించబడెను. హిందుస్థానీలోనికి అనువదింపబడిన మొదటి క్రొత్త నిబంధన 1960 లో ముద్రింపబడెను. 1727 లో తమిళ బైబిలును, 1854 లో తెలుగు బైబిలును మొదటిగా ముద్రించబడెను. 1814 లో క్రొత్త నిబంధన ఉర్దూలోను 1843 లో బైబిలు అంతయును ముద్రించబడెను.

విల్లియంకేరీ, హెన్రీమార్టిన్, విల్లియం బాలీ మరియు తామస్ కోల్‌బూక్ అనువారలు మొదటి అనువాదకులు.

1971 లో ఇండియాలో బైబిళ్ళు, క్రొత్త నిబంధనలు, సువార్తలు మొదలగునవి 80,72,000 మందికి అందజేయబడెనని బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు చెప్పిరి.

గత కొద్ది సంవత్సరములలో బైబిలు నాలుగు భాషలలోనికి, క్రొత్త నిబంధన రెండు భాషలలోనికి, బైబిలు వాక్యభాగములు 15 భాషలలోనికి భారతదేశములో అనువదించబడెను. అందువలన భారత దేశములో బైబిలు 37 భాషలలోను, క్రొత్త నిబంధన 24 భాషల లోను, వాక్యభాగములు 87 భాషలలోను ఇప్పుడు లభించుచున్నవి.

బైబిలు అంతటిని అధ్యాయములుగ 1250 లో కార్డినల్ హ్యూగో అనునతడు విభజించెను. సర్ రాబర్ట్ స్టీఫెన్స్ అనునతడు 1551 లో క్రొత్త నిబంధనను వచనములుగ విభజించెను. అధ్యాయములుగను, వచనములుగను 1560 లో బైబిలు వెలువడెను. అది జెనీవా బైబిలు అని పిలువబడెను. దానిని సవరణోద్యమ నాయకులు జెనీవాలో తయారుచేసిరి గనుక అది అట్లు పిలువబడెను. అది బ్రీచెస్ బైబిలు అనికూడ పిలువబడెను.

ప్రపంచమందంతటా ఎక్కువ భాషలలోనికి అనువదించబడిన గ్రంథము బైబిలు. వ్రాయబడిన అన్ని గ్రంథముల కంటె బైబిలు ఎక్కువ భాషలలోని కనువదించబడినది. మిగతా గ్రంథములన్నిటి కంటె ఎక్కువ విక్రయించబడుచున్న గ్రంథము బైబిలు. ఈ ప్రపంచములో అతి ఉత్కృష్టగ్రంథమది. మనుష్యుని ఆరంభము, జీవితకృషి, గమ్యములను తెలియజేయు గ్రంథము అది ఒక్కటి మాత్రమే.

అది రక్షణ గ్రంథము. బైబిలునకును, విజ్ఞానశాస్త్ర సత్యములకును వ్యత్యాసము ఏమియును లేదు. శాస్త్రజ్ఞులమని చెప్పుకొను వారి సిద్ధాంతములకును బైబిలునకును వ్యత్యాస ముండ వచ్చును. మరియు విజ్ఞాన శాస్త్ర వాస్తవములకును బైబిలు వేత్తలమని చెప్పుకొనువారి సిద్ధాంతములకును వ్యత్యాసము ఉండవచ్చును.

అన్నిటికంటె పైగా, బైబిలు బోధింపబడవలెను, పఠించబడవలెను మరియు విధేయత చూపించ బడవలెను.

—జె. సి. ఛోట్

---

## వెలుగు ఎక్కడ వున్నది?

బోని సుధాకర్
*School of Preaching, Kakinada-4*

వెలుగుయొక్క అవసరత అందరకూ తెలిసినదే. కొన్ని రోజులు సూర్యుడు కనుమరుగైతే సమస్త జీవకోటి అల్లల్లాడిపోతుంది. కొన్ని

గంటలు రాత్రివేళ దీపములు లేకపోతే జనులు కొట్టుమిట్టాడి పోతారు. కళ్ళున్నా సరే వెలుగు లేకపోతే ప్రజలు అంధులే. జీవనం సాగించాలంటే వెలుగు కావాలి. జీవితం రాణించాలంటే వెలుగు కావాలి. అయితే ఈ రెండు వెలుగులకు కొంత వ్యత్యాసం వుంది. జీవనమునకు పనికివచ్చే వెలుగు, శరీరకమైనది, అది అనిత్యమయినది. అయితే రెండవది ఆత్మ సంబంధమయిన వెలుగు. అది జీవితమును వెలిగింపజేస్తుంది; నిత్యమయినది, విలువయినది. ఈ రెండు వెలుగులు కూడ అవసరమే—అయితే జీవనం సాగించుటకు అవసరమయే వెలుగు దేవునివలన అనుగ్రహింపబడినది; జీవితమును జీవింపజేసే వెలుగు అనగా ఆత్మీయ వెలుగు దేవుని కుమారుడు (క్రీస్తు) ద్వారా అనుగ్రహింపబడెను.

సాహిత్యపరంగా చూచినట్లయితే – దైవం, జీవం, సుఖం, సంతోషం, మంచి మొదలగునవి వెలుగుయొక్క ప్రతిరూపములుగా వాడటం జరుగుతుంది.

సమస్తమును వెలుగుచేత ప్రత్యక్షపరచబడును. (ఎఫెసీ 5:13).

A. ఈ వెలుగు లోకములోనికి ఎట్లువచ్చెను?

ఆదియందు భూమ్యాకాశములు గాఢాంధకారములో అల్లాడుచుండగా—దేవుడు వెలుగు కమ్మని పలికెను (ఆది. 1:3).

వెలుగుయొక్క స్థలము ఆయనయొద్ద నున్నది (దానియేలు 2:22).

ఐగుప్తు రాజయిన ఫరో, తను (దేవుడు) ఏర్పరచుకొనిన జనాంగమును విడుదల చేయనని కఠినమనస్కుడై ప్రవర్తించినపుడు దేవుడు ఆ ఐగుప్తు దేశమందు 3 దినములు గాఢాంధకారమును సృష్టించెను. అయితే తన ఇశ్రాయేలు ప్రజల నివాసగృహములలో మట్టుకు వెలుగును ఉంచెను (నిర్గమ 10:23).

మోషే ఆధ్వర్యములో తన జనాంగమును ఆయన వాగ్దానము చేసే పాలు తేనెలు ప్రవహించు పట్టణమునకు తోడ్కొనిపోవుచుండగా

అరణ్య ప్రాంతములో రాత్రివేళ వారికి వెలుగుగా నుండుటకు అగ్ని స్తంభమును సృష్టించెను (నిర్గమ 14:20).

ఆవిధముగా వెలుగులో నడిపించిన దేవుని విడచి విగ్రహారాధనకు లోనై నశించిపోవుచున్న తన జనాంగమును రక్షించుటకు దేవుడు తన కుమారుని ఈ లోకమునకు "వెలుగు" గా పంపించెను.

B. మనుష్యుల నేలువాడు (క్రీస్తు) ఉదయకాలపు సూర్యకాంతి వలె నుండును. (II సమూయేలు 23:4).
యేసు లోకమునకు 'వెలుగై' యున్నాడు. యోహాను (8:12).
ఆయన ప్రకాశమానమైన వేకువ చుక్క (ప్రకటన 22:16).
ఆయనలోని జీవము వెలుగై యుండెను (యోహాను 1:4).
అయితే ఈ వెలుగును చీకటని యెంచువారు కలరు (యెషయా 5:40).
వెలుగు మీద తిరుగుబాటు చేయువారు కలరు (యోబు 24:13-16).
వెలుగును ద్వేషించువారు కలరు (యోహాను 3:20).

వెలుగు లోకములోనికి వచ్చెను గాని జనులు చీకటినే ప్రేమించిరి (యోహాను 3:19).

ఈ విధముగ సకల ప్రజలను వెలుగులోనికి నడిపించుటకు వచ్చినటువంటి యేసుక్రీస్తును వారు తిరస్కరించి, సిలువవేసి, నశించిపోయిరి.

C. అయితే యిప్పుడు సత్యమునకు నడిపించుటకు వెలుగే లేదా? ఉంది.
వెలుగు నివసించు చోటునకు పోవు మార్గమేది? (యోబు 38:19).
ఆ మార్గము క్రీస్తు సువార్తే.
వాక్యము వెలుగై యున్నది. (కీర్తనలు 119:105).
వాక్యపు వెలుగు తెలివి కలిగించును (కీర్తనలు 119:130).

వాక్యపు వెలుగు ఆజ్ఞను, ఉపదేశము నై యున్నవి. (సామెతలు 6 : 23).

అక్షయమయినది సువార్త వలన వెలుగులోనికి తేబడెను. (2 తిమోతి 1:10).

అయితే ఈ సువార్త అనే వెలుగునకుకూడ ఆటంకములు కలుగుచూ వచ్చుచున్నవి. ఈ సువార్త జనులకు ప్రకాశింప కుండునట్లు ఈ యుగ దేవతలు (మతశాఖలు), అబద్ధ బోధకులు, అబద్ధ సిద్ధాంతాలు జనులకు గ్రుడ్డితనము కలుగ జేయు చున్నవి. (2 కొరింథీ 4:4).

D. సత్య సువార్త విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, క్రీస్తే దేవుని కుమారుడని ఒప్పుకొని, పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తు నామములోనికి బాప్తిస్మము పొంది క్రీస్తు సంఘసభ్యులయినవారందరు ఈలోకమునకు వెలుగై యున్నారు. మీరు లోకమునకు వెలుగై యున్నారు (మత్తయి 5:14). ప్రభువునందు వెలుగై యున్నారు (ఎఫెసి 5:8). వెలుగు సంబంధులు పగటిసంబంధులు (1 థెస్స 5:5). వారు జీవపు వెలుగు కలిగి యుందురు (యోహాను 8:12).

E. ఈ విధముగ ప్రభువునందు వెలుగై యున్నవారందరు, క్రీస్తు రెండవ రాకడలో మహిమతో లేపబడి "వెలుగు పట్టణము" నకు (పరిశుద్ధ పట్టణము) కొనిపోబడుదురు. అది ధగధగ మెరియు పట్టణము. (ప్రకటన 2:11).

దేవుని మహిమయే దానిలో ప్రకాశించును. గొర్రె పిల్లయే (క్రీస్తే) దానికి దీపము. (ప్రకటన 21:23).

# మాటలు కాదు, శక్తి కావాలి

—R. డేవిడ్ లివింగ్‌స్టన్
రామవరపుకోట.

"దేవుని రాజ్యము మాటలుకాదు, శక్తితోనే యున్నది"— (1 కొరింథీ 4:20). ఈ వచనముద్వారా పరిశుద్ధాత్ముడు అపొస్తలుడైన పౌలుద్వారా మనకు ఒక మంచి సందేశమును ఇచ్చియున్నాడు. అపొస్తలుడైన పౌలు కొరింథీపట్టణములో యున్న క్రీస్తు సంఘము లోని సభ్యుల యొక్క పరిస్థితిని గమనించి వారు మాటలతో ఉప్పొంగి పోవుట సహించక వారికి ఈ విషయములు వ్రాయుచున్నాడు. వారు మాటలతో ఉప్పొంగిపోవుట కాక వారి మాటలలో శక్తి యుండాలని కోరుచున్నాడు. అతడు వారిని ప్రేమించి, వారు క్రీస్తులో మరింత అభివృద్ధి చెందాలని కోరుచు ఈ సంగతులు వ్రాసెను. ఈ విషయాలు వివరంగా 1 కొరింథీ 4:14-21 లో చూడగలం.

మనము ఇప్పుడు క్రీస్తు యొక్క స్వారూప్యములోనికి ఎదిగే కార్యక్రమములో యున్నాము. అనగా, ప్రతివిషయంలో క్రీస్తును పోలి నడుచుకోవాలి. ఈ విషయంలో క్రీస్తును పోలి నడుచుకోవటం ఎలా? ఆయనవలె మన మాటలలో శక్తి వుండాలి. ఒకని మాటలకు శక్తి ఎప్పుడు వస్తుంది? బాగా గట్టిగా మాట్లాడి నప్పుడా? లేక అనేకమందిని తన కంఠంద్వారా ఆకర్షించినపుడా? లేక మంచిబోధ చేయుచున్నాడని పేరుపొందినంత మాత్రమునా? కాదు గాని తన మాటల వెనుక దానికి సంభవించిన క్రియ జరిగినపుడే తన మాటలకు శక్తి వస్తుంది.

మన పాఠం మరల ఒకసారి గుర్తు చేసుకొందాం. దేవుని రాజ్యం మాటలతో కాదుగాని శక్తితో కూడి యున్నది. దేవుని రాజ్యం అంటే ఏమిటి? ఆయన సంఘం. ఆయన ప్రజలు అనగా

క్రైస్తవులు. ఈ క్రైస్తవుల మాటలలో శక్తి వుండాలి. అనగా వారు మాట్లాడే మాట వెనుక క్రియవుండాలి. ఒక క్రైస్తవుడు దేవుని రాజ్యమును గూర్చి, క్రీస్తును గూర్చి, బైబిలు గూర్చి మాట్లాడే మాట క్రియాపూర్వకంగా వుండాలి. అంతేకాదు మన జీవితంలో ప్రతి విషయంలోకూడ అదే విధంగా జీవించాలి. అపుడే మనమాటలకు విలువ, శక్తి వుంటుంది. అపుడే దేవుని యొక్క వాక్యములో వున్న శక్తి ఋజువు అవుతుంది. విలువ పెరుగుతుంది. అనేకమంది ఆయన వాక్యంపట్ల ఆకర్షించబడతారు. అపుడే మనం క్రీస్తుని పోలి నడచుకొన్నవారం అవుతాము. లేనియెడల క్రియలులేని మన మాటలనుబట్టి మనకు, దేవునికి, ఆయన వాక్యానికి, సంఘానికికూడ అవమానం తెచ్చిపెట్టుకున్నవారం అవుతాము. ఈ విషయాన్ని ప్రతి క్రైస్తవుడు అతితీవ్రంగా ఆలోచించి తన జీవితంలో క్రీస్తుని పోలి నడుచుకోవాలి. నీసంగతి ఏమిటి? దేవునికి, క్రీస్తుకు మహిమ తెచ్చేలావున్నవా నీమాటలు? లేక అవమానం తెచ్చేలా వున్నాయా?

ఈనాడు అనేకమంది క్రైస్తవులు, క్రైస్తవు లనబడుచున్నవారు, బోధకులుకూడ తమ మాటలలో శక్తి లేకుండా జీవించుచున్నారు. ఇది దేవునికి అవమానం. మన క్రియలు సరిగా వున్న యెడల వాటినిబట్టి అనేకమంది దేవుని మహిమ పర్చుదురు (మత్తయి 5 : 16).

యేసుక్రీస్తు తనకు శిష్యులుగా ఉండుటకు కొంతమంది పిలిచి వారిని మనుష్యులను పట్టు జాలరులుగా చేయుదునని చెప్పెను (మత్తయి 4:19-22). వారిలో ఆయన మాట మాత్రమేగాక క్రియ జరిగినది. వారు నిజముగానే మనుష్యులను పట్టు జాలరులు అయినారు. అంతేకాక క్రీస్తు తన శిష్యులకు ఒక గొప్ప ఆజ్ఞ యిచ్చి యున్నాడు. మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో వారికి బాప్తిస్మ మీయుడి.

నేను మీకు బోధించినవన్ని గైకొనవలెనని వారికి బోధించుడి అని చెప్పెను (మత్తయి 28:18-20). వారు ఆయనను సేవించటానికి, ఆయన ఆజ్ఞ నెరవేర్చటానికి, ఆయన నిమిత్తం శ్రమలు అనుభవించటానికి పిలువబడిరి. శ్రమలలోనే వారు ఆనందించిరి. దేవుని మహిమ పర్చిరి. వారికి యివ్వబడిన వాగ్దానముల నిమిత్తం ఆనందించిరి.

శిష్యులు అనేక శ్రమలు ఓర్చి క్రీస్తు సువార్తను ప్రకటించి, ఆయన నామమున అనేక అద్భుతములు చేసి, అనేకమందిని క్రీస్తువైపు ఆకర్షించి, వాక్యమును స్థిరపరచిరి. మొట్టమొదటిగా అపొస్తులుడైన పేతురు చేసిన ప్రసంగము వలన యించుమించు మూడువేల మంది బాప్తిస్మము పొంది క్రీస్తుయొక్క శిష్యులుగా చేయబడిరి. ఆ విధంగా వారు అనేక పట్టణములలో సువార్త ప్రకటించి అనేకులను క్రైస్తవులుగా చేసి సంఘము ఏర్పరచిరి. స్తెఫను గూర్చి మనం ఆలోచించిన యెడల ఆయన క్రీస్తు సువార్త కొఱకు తన ప్రాణమునుకూడ లెక్కచేయలేదు. క్రీస్తును గూర్చి ప్రకటించుచున్నందు వలననే అతనిని రాళ్ళతో కొట్టి చంపిరి. ఇట్టి శ్రమలు భరించికూడా క్రీస్తువారికిచ్చిన ఆజ్ఞను వారు నెరవేర్చిరి. ఆజ్ఞ నెరవేర్చుట కొఱకు ప్రాణములనుకూడ పెట్టిరి. మరి మనసంగతి ఏమిటి? ఆయన ఆజ్ఞ నెరవేర్చటానికి మనం ఈనాడు బహుశ ప్రాణం పెట్టవలసిన అవసరంలేదు. ఆయన మనకు సుళువైన ఆజ్ఞలు యిచ్చినాడు. అయినప్పటికి ఆయన ఆజ్ఞ నేరవేర్చలేక పోవుచున్నాము. చాల విచారకర మైనసంగతి. ఆయన మనపై మోయని భారము పెట్టడు. ఆయన కాడి సుళువైనది (మత్తయి 11:30).

ఒకనారి పేతురు తన మాటలు శక్తిలేనివిగా ఋజువు చేసుకొన్నాడు. ఎందుచేతనంటే అన్నమాటను అతడు నిలబెట్టుకొనలేక పోయెను. అందరు అభ్యంతరపడినను నేను అభ్యంతర పడనని పేతురు యేసుతో అనెను (మార్కు 14:27-31). పేతురు చలి కాచుకొను

చుండగా ప్రధానయాజకుని చెలికత్తెలలో ఒకతె నీవు యేసుతో కూ
వుండినవాడవు కావా? అనెను. ఆయనవరో నేను ఎరుగనని అ
చెప్పెను. మూడుసార్లు క్రీస్తునుగూర్చి అతడు అబద్ధ మా
(మార్కు 14:66-72). ఈవిధంగా పేతురు మాటలు క్రియలు
పోవటంచేత శక్తిలేనివి అయినవి. కాని పేతురు మారుమన
పొంది క్రీస్తుకు గొప్ప సేవచేసెను. అనేక విధములుగా సువా
వ్యాప్తిచేసెను. ఆయన ప్రసంగంతోనే సువార్త ప్రకటన ప్రారం
సంఘం ఏర్పడినది.

ఒకసారి మనం క్రీస్తును గూర్చి ఆలోచిద్దాం. ఆయన అ
రకములుగా దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించెను. వాటి
క్రియలు వుండటం వలన ఆయన మాటలకు అద్భుతమైన విలు
ప్రాధాన్యం, గౌరవం లభించింది. ఈనాడు మనందరం అనుసరి
చున్నాము. ఆయన ఏది చెప్పినను ముందు ఆయన చేసి మనలను చే
మన్నాడు. "He Preached what he Practised" ఆయన
లను ప్రేమించాడు. మనలనుకూడ ఆయనను ప్రేమించి, మనం
నొకరు ప్రేమించుకొనమన్నాడు.

దేవుడు మనలను ప్రేమించి మనం బలహీనులము, భక్తి
లము, పాపులము, శత్రువులము అయివుండగా క్రీస్తును ఈలోకానికి
మనకొరకు సిలువపై బలిగా అర్పించెను (రోమా 5:6-10). తన
వకు అప్పగించుచున్నవారిని ఉద్దేశించి తండ్రీ! వీరేమి చేయుచున
వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను (లూకా 23:34).
మనలను ముందు ప్రేమించాడు. కావున ఆయనను మనం ప్రేమి
అనుసరించాలి. నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అని చె
ఆయన అలా చేశాడు కాబట్టి దానికి గొప్ప ప్రాధాన్యం వుండి

అదే ఈనాడు అనేకమంది బోధించుచున్నారు. కాని వా
ఆ ప్రేమ కనబడదు. అంటే వారిలో మాటలు మాత్రమే కాని క్రి
కనిపించటం లేదు. తద్వారా క్రీస్తు పలికిన పవిత్రమైన మా

విలువను పాడు చేయు చున్నానని మనం గ్రహించాలి. అంటే మనం మాటలే కాకుండా క్రియలుకూడ చేసేవారిగా వుండాలి. అపుడు మన మాటలకు, దేవుని వాక్యానికి కూడ మంచి శక్తి చేకూరుతుంది.

యేసు క్రీస్తు తాను కొండమీద చేసిన ప్రసంగంలో, ఈ విధంగా చెప్పుచున్నాడు. మనం లోకమునకు ఉప్పై వున్నాము. ఉప్పు ఎలా సారం కలిగివుందో అలా క్రైస్తవుడు సారం కలిగి వుండాలి. అలాగే మనం లోకానికి వెలుగై యున్నాము. మన వెలుగు అనేకులకు ప్రదర్శించి అనేకులను వెలుగులోనికి (క్రీస్తులోనికి) తీసుకు రావాలి. అపుడు మనం నిజ క్రైస్తవులం అనబడుదుము. (మత్తయి 5:13:16).

అనేకుల మధ్య నీ సత్ క్రియలు కనిపించాలి. నీ తెలివిగల మంచి మాటలు, బోధలతో నీ క్రియలు కనిపించాలి. ఆ క్రియలను బట్టి దేవుని మహిమ పర్చాలి (1 పేతురు 2:12). మనం క్రీస్తులో బాగుగా ఫలించి దేవునికి మహిమ తేవాలి (యోహాను 15:8).

ఈ విషయములలో క్రైస్తవులు, బోధకులు కూడ తమ అను దిన జీవితములో పలుకు ప్రతి మాట కూడ జాగ్రత్తగా మాట్లాడి, వాటిలోని శక్తిని చూపాలి. మనం మాదిరిగా జీవించకపోతే మనం ఎన్ని చెప్పిన ఎంత బోధచేసిన వ్యర్థం అగును. తద్వారా మనలను మనం పాడు చేసుకోవటమే కాక అనేక మందికి క్రీస్తులోనికి రావటా నికి ఆటంకంగా వుందుము.

కావున క్రైస్తవులైన వారందరు మాటలలో ముఖ్యంగా దేవుని రాజ్యమునకు చెందిన మాటలలో శక్తి గలిగి జీవించి దేవుని రాజ్య విస్తరణకు కృషి చేయగోర్తాను. ఇంకా క్రైస్తవులు కానివారు సత్య దేవుడైన వానిని అంగీకరించి ఆయన మాటలను నమ్మి, మారుమనస్సు నొంది పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొంది, ఆయన సంఘంలో ఆయనను పోలి శక్తిగల మాటలలో జీవించ ప్రార్థన. ★

# సంఘ ఐక్యత
## (ఎఫెసీ 4:1-16).

—ఎ. ఇశ్రాయేలురాజు,
కాకినాడ-2.

సంఘము లనేకము లున్నవి. మతమున కొకటి, జాతికొకటి, ఆలాగున ప్రతితెగకుకూడా యున్నవి. ఒక్కొక్క మానవునికి, వాని వాని అవసరతను బట్టి వాని వాని లాభసాధనకు అనుకూలముగ యుండులాగున కొన్ని సంఘములు నెలకొల్పబడి యున్నవి. క్రైస్తవులందరు ఒకే ఒక్క సంఘమునకు చెందియుండ వలసిన వారీనాడు. కాని వ్యక్తి కొక సంఘము చొప్పున యున్నవి. అయితే క్రీస్తు మాత్రము తన స్వరక్త మిచ్చి సంపాదించిన సంఘం ఒక్కటే (అపొ. కా. 20:28). "ఈ బండమీద నాసంఘము కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను" (మత్తయి 16:18). ఈ మాటలు పేతురుతో యేసు ప్రభువు చెప్పెను. నాసంఘము అని చెప్పినవారు క్రీస్తు. గాన పై నుదహరించిన రెండు ఋజువులనుబట్టి సంఘము క్రీస్తు ప్రభువుది. ఈ సంఘములో మాత్రము ప్రతి క్రైస్తవుని బాప్తిస్మముద్వారా క్రీస్తు ప్రభువే సంఘములో చేర్చుచున్నాడు. గాని మానవుడుకాదు. అదే క్రీస్తు సంఘము. ఆనాటి అపొస్తలులు వాడిన నామముకూడా అదే. "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16). ఆ నిజ సంఘములో మనము చేరియుండవలసిన అవసరత ప్రతి క్రైస్తవుని యొక్క విధియై యున్నది.

ఈనాడు అనేకులవలె క్రైస్తవులుకూడా అనేక చీలికలై విడిపోయినారు. వేరువేరు పేర్లు ఆయా మనుష్యులు కల్పించిన సంఘములకు పెట్టుకున్నారు. అది వాక్యానుసారమైన పేర్లుకాదు. అవి మనుష్యుల పద్ధతివలన ఏర్పడిన సంఘములు. "ఈ ప్రజలు పెదవులతో

నన్ను ఘనపరుచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా యున్నది. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు" (మత్త 15:9) ఒకాయన ఇలా అన్నారు :

మరచినారు ప్రజలు – మంచిమాటలన్
విసిగినారు ప్రజలు – వివిధ వేదాంతాలు విని
వింతకాదు – అంతే అయింది – క్రైస్తవ మతం కూడా

భారతీయులందరు ఒక శాఖకు చెందిన వారు కాదని ఈ క్రింది శ్లోకము ఋజువు చేయుచున్నది:

శ్లోకము : స్మృతియశ్చ భిన్నాః-
శృతియశ్చ - భిన్నాః-
మహర్శినాం – మతయశ్చ-భిన్నాః

భారతీయులలో శాక్తేయులు, శైవులు, మీ మాంసకులు, స్మార్తులు, వామమార్గులు, బౌద్ధులు, జైనులు, సాంఖ్యులు, సిక్కులు, ద్వైతులు, అద్వైతులు, విశిష్టాద్వైతులు, ఆర్య సమాజికులు, బ్రహ్మ సమాజికులు, దివ్యజ్ఞాన సమాజికులు మొదలగు వారు కలరు.

వింత కాదు అంతేఅయింది. క్రైస్తవ మతంకూడా.

ఈనాడు క్రైస్తవులు అనేక శాఖలుగా యున్నారు. అందరికి క్రీస్తు ఒక్కడే (రక్షకుడు), తండ్రియైన దేవుడు ఒక్కడే, బైబిలు కూడా ఒక్కటే. ఎవరైనా వారిని ప్రశ్నిస్తే క్రైస్తవులమని చెప్పు కుంటారు. అయితే ఏ క్రైస్తవులు అని అడుగుటకూడ తటస్థించుచున్న పుడు బాప్టిస్టు క్రైస్తవులము లేక లూథరన్ క్రైస్తవులమని కొన్ని వందలుగా విడిపోయిన శాఖల పేర్లు చెప్పుకొంటున్నారు. క్రైస్తవు డను పదమునకు ముందున్న పదము అనగా బాప్టిస్టు అనిగాని, లూథరన్ అనిగాని బైబిలునందు చెప్పటను గానరాము.

బైబిలునందు క్రైస్తవుడను పదము మూడు తావులందు మనము చూడగలము: (1) మొట్టమొదట అంతియొకైలో శిష్యులు క్రైస్తవులనబడిరి (అ. కార్య 11:26). (2) అగ్రిప్ప, ఇంతసులభముగా నన్ను క్రైస్తవుని చేయ జూచుచున్నావే అని పౌలుతో చెప్పెను. (అ. కార్య 26:28). (3) "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అను భవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పర్చవలెను." (I పేతు 4:16). గాన క్రైస్తవుడైనవాడు ఆ పేరును బట్టి మహిమ పర్చుటకు బదులు దూషణపాలు చేయుచున్నాడు. క్రైస్తవుడు పితృ పారంపర్యాచారములను ఎక్కువగా పాటించుచున్నాడు. మాతాత పెంతుకోస్తు, నేనును పెంతుకోస్తు, వేరే పేరు మార్చుకోను, అంటు న్నాడు. అనగా క్రైస్తవునికి ముందుపదము అగు పెంతుకోస్తు పదము నకే గౌరవమిచ్చున్నాడు గాని, "క్రైస్తవుడను" పదమును గౌరవించుట లేదు. "పితృ పారంపర్యమైన మీ వ్యర్థప్రవర్త నను విడిచిపెట్టునట్లుగా" (I పేతు 1:18). ఏదైనా విడిచిపెట్టెదనుగాని మా పితరులు పిలువబడిన పెంతుకోస్తు పేరు లేక బాప్టిస్టు, లూథరన్ అను పేర్లు విడువననుచున్నారు. పైగా పేరులో ఏముందిలే అను చున్నారు. మరికొందరు "ఆయనను అనుసరింపక మనుష్యుల పారం పర్యాచారములు అనగా ఈ లోక సంబంధమైన మూలపాఠములను అనుసరించుచున్నారు" (కొలొస్స 2:8). క్రైస్తవులమగు మనకు క్రైస్తవుడను పేరు తప్ప వేరు నామము లేదు. ప్రతిశాఖ క్రైస్తవుడు-క్రైస్తవుడను పేరు ధరించి జీవించుటకు ప్రయాసపడి అట్టి ఐక్యతగల జీవితము జీవించుట ఎంతైనా అవసరత యున్నది. ఇట్టి ఐక్యతను కోరువారు బైబిలు తట్టుకు తమ దృష్టిని తరల్చవలసి యున్నది. బైబిలు ఏమి చెప్పుచున్నదో ఆ ప్రకారము చేయుటకు అన్ని శాఖలవారు ప్రయత్నించినచో అందరు ఐక్యతతో జీవించగలరు. దానినే అన్యోన్య సహవాసమందురు. శరీరమొక్కటి, ఆత్మ ఒక్కటి

నిరీక్షణ ఒకటి, ప్రభువు ఒక్కడు, విశ్వాసమొక్కటి, బాప్తిస్మమొక్కటి, తండ్రియైన దేవుడు ఒక్కడు (ఎఫెసి 4:3-6). పై వాక్య ప్రకారము ఒకటి, ఒకటి యని ఏడు పేర్లు పౌలు చెప్పియున్నాడు. ఈ ఏడింటిలో నాల్గువిషయములయందు అన్ని శాఖలవారు ఏకీభవించి, ఏకత్వము కల్గియున్నారు. మూడింటిలో మాత్రము ఏకత్వము కల్గియుండక విడిపోవుచున్నారు. అవేవనగా (1) బాప్తిస్మ మొక్కటి (2) శరీర మొక్కటి (3) విశ్వాస మొక్కటి. బాప్తిస్మములు వేరువేరుగా యున్నవి. శరీర మొక్కటి. శరీర మనగా సంఘము ఒకే సంఘముగా లేదు విశ్వాసము:- ఒకొక్క శాఖకు ఒకొక్క విశ్వాస మున్నది. (1) బాప్తిస్మము:- మనకందరికి బైబిలునందున్నది ఒకే బాప్తిస్మము. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా, కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఏలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మనము ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము" (రోమా 6:3-5). ఇట్టి ఉద్దేశమును, ఫిలిప్పు, నపుంసకు లిద్దరు నీళ్ళలోనికి దిగిరి అను విషయము మరచినారు (అ.కా. 8:38). అట్లు నీళ్ళలో సమాధి చేయబడకుండగనే వారి వారి ఇష్ట ప్రకారం బాప్తిస్మములు చిలకరించుట, జెండా క్రింద దూరుట, బిస్కెట్టు తినుపించుట మొదలగు రకరకములుగా కొందరు చేయుచున్నారు. మరికొందరు విశ్వాసముంటే చాలు, ఏమియు అక్కర లేదని బోధించుచున్నారు. దేవుని చిత్తములో ఇట్టి బాప్తిస్మముల స్థితి ఎట్లుండునో గమనించండి.

2. శరీరము ఒక్కటి :- సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు (కొలస్స 1 : 18). అనగా శరీరమునకు ఒకే శిరస్సు యుండునుగాని అధికముండవు. శరీరము సంఘమైనపుడు ఒకే శిరస్సుకు ఒకే శరీరముండుట సహజమే కదా? గాన సంఘము ఒక్కటే యుండవలెను. ఈ వేరు వేరు శరీరములు (సంఘములు) ఎవ్వ తలలనుండి వచ్చినవో ఒక్కసారి ఆలోచించి చూడుడు. క్రీస్తు సంఘ మునకు శిరస్సయి యున్నలాగున పురుషుడు, భార్యకు శిరస్సయి యున్నాడు (ఎఫెసి 5:23). క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు. గాన ప్రియ సోదరులారా, సంఘములు ఈనాడు వందలలో కనబడు వన్నియు మానవ కల్పిత సంఘములని గ్రహించి అందరము ఒకే ఒక సంఘముగా యుండుటకు ప్రయత్నించి ఐక్యత కల్గియుండుటకు ప్రయ త్నించుదముగాక.

3. విశ్వాసము :—క్రీస్తు మరల వచ్చి వెయ్యి సంవత్సరములు రాజ్యపాలన చేయునని కొందరు నమ్ముచున్నారు. ఆయన మరల వచ్చునను మాట సత్యము. అయితే ఆయన భూమిమీద కాలుపెట్టడు. నా రాజ్యము ఈలోక సంబంధమైనది కాదని యేసు పిలాతుతో చెప్పిన మాట జ్ఞాపకము తెచ్చుకొనవలెను (యోహాను 18 : 36). క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడా ఏకముగా ప్రభువు నెదుర్కొ నుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతోకూడా నుందుము (I థెస్స 4:16-17) క్రీస్తుతో సదాకాలముందుమని వాక్యము చెప్పుచూ ఉంటే వెయ్యి ళ్లని ఏలచెప్పుచున్నారో అర్థము లేదు. ఇట్టి విశ్వాసము కొందరు క యుండుటవలన, బాప్తిస్మము ఒకటి, శరీరమొకటి, విశ్వాసమొకటి అ విషయములలో అందరు ఐక్యత కల్గి ఏకము కాలేకపోవుచున్నా ఒకే శరీరము సంఘమైనపుడు ఈ రకరకముల పేర్లుగల సంఘము

మానవ కల్పితములో లేక దైవ నియమమో గ్రహించి, ఇప్పటికైనను మనమందరము బైబిలుయొద్దకు వచ్చి అది ఏమి చెప్పుచున్నదో ఒక్కసారి గమనించి బైబిలు చెప్పినట్లు చేసినచో మనమందరము ఏకత్వం కల్గి ఐక్యతతో జీవించి క్రైస్తవులమనే పేరు తప్ప మరే ఇతరమైన పేర్లు ధరించి యుండము. విశ్వాస విషయములోను, దేవుని కుమారుని జ్ఞాన విషయములోను మనము ఏకత్వము కల్గి క్రీస్తు యేసునకు కల్గిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత గలవారము కావలెనని ప్రభువు కోరుచున్నాడు.

మనుష్యుల మాయోపాయములతోను, వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి, అలలకు కొట్టుకొనిపోవునట్లు కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు చెదరగొట్టబడక, ప్రేమగల్గి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయములలోను ఎదుగుదము (ఎఫెసి 4:14). మోషే ఇట్లనెను : ప్రభువైన దేవుడు నావంటి ఒక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలోను మీరాయన మాట వినవలెను (అ.కా. 3:22). కొన్ని విని కొన్ని విడువవలెనని కాదు. అన్ని విషయములలోను మనము ఆయన మాట వినవలెనంటే బైబిలు చెప్పినట్లు మనము చేసిన యెడల అందరము ఒకటిగా యుండి ఏకత్వము కల్గి ఐక్యతతో జీవించగలం. మన సహవాసమైతే తండ్రితోను, ఆయన కుమారుడైన క్రీస్తుతోను యున్నది (1 యోహా 1:3). ఆయన ఆజ్ఞలో నడుచుటయే ఆయనను ప్రేమించుట (II యోహా 1:6-7). దేవుని వాక్యమే సత్యము (యోహా 17:17). సత్యమును ప్రేమించి ఐక్యతకల్గి జీవించుటయే ప్రభువు కోరుచున్నాడని గ్రహించ వలెను.

BOOK-POST
Printed Book only

To

..............................................

..............................................

..............................................

*From*

**SATYAWAKKU**
P.O. Box 80
KAKINADA - 533 001